Krishna
శుభోదయా వారి
వారసత్వం
దర్శకత్వం
చాణక్య
నిర్మాతలు. శాస్త్రి. యం. రంగారావు.

తారాగణం.

శ్రీయుతులు :-

ఎన్. టి. రామారావు	:	రఘు
రేలంగి	:	సంజీవి
గుమ్మడి	:	వెంకట్రావు
రాజనాల	:	నరసింహం
నారాయణస్వామి	:	వల్లభరాయుడు
డా॥ శివరామకృష్ణయ్య	:	చిట్టిబాబు
పేకేటి శివరాం	:	గిరి
వై. వి. రాజు	:	పురుషోత్తం

శ్రీమతులు :-

అంజలీదేవి	:	శాంత
గిరిజ	:	సీత
బాలసరస్వతి	:	స్వరాజ్యం
నిర్మల	:	కాంతమ్మ

హేమలత, రాధాకుమారి

ఇంకా - వంగర, సీతారాం, రాజ్ బాబు, అల్లు రామలింగయ్య, వగైరా.

నృత్యం : జ్యోతి.

కథాసారం

సంతతిలేని సంపద, రాజులేని రాజ్యం జీవరహితమైన కట్టెవంటివి. సర్వసంపన్న సబలుడైన జమీందారు వల్లభరాయుడుగారికి వంశానికో వారసుడు, ఆస్తికో హక్కుదారుడు లేనికొరత తీరలేదు. ధనకండూతితో ఆస్తికోసం అక్రమ చర్యలకు వెనుదీయని బాదరాయణ బంధువు నరసింహం. నరసింహకి లోనైన వల్లభరాయుడిని - మరదలు సీతతో మనువుకి యిచ్చ గించక యిల్లువదలిన విద్యావంతుడు, వివేకవంతుడు అయిన రఘు రక్షిస్తాడు.

రఘుకి పట్నంలో సంజీవి అనే వ్యక్తితో సాంగత్య మేర్పడుతుంది. రఘు దగ్గరున్న చెల్లెలు స్వరాజ్యం ఫొటో చూసి ప్రథమ చూపుల్లోనే ప్రణయాన్కి గురవుతాడు సంజీవి.

స్నేహితుడు గిరి పెళ్ళికి వెళ్ళిన రఘు పీటలమీదనుండి పరారయి ఆత్మ హత్యకి పాల్పడిన శాంతని కాపాడి, ఆమె తండ్రి వెంకట్రావుగారి ప్రశంసా పాత్రుడై వారి కంట్రాక్టుల కంపెనీలో నౌఖరీ సంపాదించుకుంటాడు. అంతేకాక సర్వలావణ్యశోభిత, సద్గుణ సంపన్న, సరస్వతీ ప్రసన్న అయిన శాంతకి, రఘుకి మధ్య ప్రగాఢ ప్రణయ మేర్పడుతుంది.

రఘు తండ్రి చిట్టిబాబు కాసుకి కక్కుర్తిపడే మనిషి. అందుకే సీతని వార్థక్యంలో ఉన్న వల్లభరాయుడిగారికిచ్చి వివాహం చేస్తాడు. నిండు నిష్కల్మష హృదయులికి నిందలు, నిష్టూరాలు నాగుబాములై మెడకు చుట్టుకుంటాయి. అందుకేనేమో యీ అసంగత వివాహాన్కి అడ్డుపడిన రఘు నిందలపాలవుతాడు.

వల్లభరాయుడిగారిలో చిరకాలంగా నిలిచిఉన్న చింతలు ఆ మొందే రోజు అవతరించింది. సీత కడుపు పండింది. అయితే ఆ భాగ్యా మానుకుని ఆనందించే అవకాశం, అదృష్టం కరువయ్యాయి ఆయనకి. జ్యే

నక్షత్రకుడి జననంతో వల్లభరాయుడుగారు కన్ను మూయటం, సీత పసుపు కుంకుమలు వసివాడిపోవటం జరిగాయి.

పడగవిప్పిన పున్నాగు బుసలుకొడుతూ పరవళ్ళు త్రొక్కింది. నరసింహం కుట్రమూలంగా మాతృ రొమ్మునుండి వేరుచేయబడ్డాడు పసి బిడ్డ. చిట్టిబాబు, సీతలమధ్య అగాధ మేర్పడుతుంది.

మట్టుబెట్ట ప్రయత్నించిన నరసింహం చేతిలోని పసిబిడ్డ పరిరక్షించ బడి రఘు అండన చేరుతాడు.

అత్యంత ప్రియంగా అనుక్షణం అనురాగంతో పెనవేసుకుపోయిన ఆ ప్రేమికుల హృదయాల్లో విషబీజం నాటి విఘాతాన్ని దారితీసింది. విశాల వినీలాకాశాన్నంతటా చంద్రికలతో కప్పిన శరచ్చంద్రునిపై కారు మేఘం కప్పినట్లు వారి ప్రణయ కౌముదిలో ఒక అనుమానపు పెనుభూతం ప్రవేశించింది.

రఘు అధీనంలో పెరుగుతూన్న చిరంజీవిని చూసి రఘుని అపార్థం చేసుకుంటుంది శాంత.

ఉపకృతాన్కి పోతే అపకృతం ఎదురవుతుందట! ఆపదలో ఉన్న వెంకట్రావుగార్ని ఆదుకోటాన్కి ప్రయత్నించిన రఘు అపనిందల పాలవుతాడు. జమీందారీ అజమాయిషీ నరసింహం చేజిక్కుతుంది. శాంతని చేజిక్కించుకోవాలని చూస్తాడు నరసింహం.

నరసింహం పన్నుగడలని పసిగట్టిన శాంత రఘు ఇంట్లోని పసిబిడ్డని రక్షిస్తుంది. పసివాని కోసం గాలిస్తున్న రఘు, నరసింహం చెరొక దారిని గిరి యింట ప్రవేశిస్తారు. అయితే ఉయ్యాలలోని చిరంజీవిని ఎవరో మాయం చేశారు!

పరారి అయిన బాబు ఆచూకీ దొరుకుతుందా? నరసింహం హంతక, రంతాల ఆట కడుతుందా?? రఘు, శాంతలు కలుసుకుంటారా???

సశేషంలోని విశేషం వెండియు వెండితెరపై.

పాటలు

పాట : 1

రచన :
శ్రీ. చిరంజీవి.

గాయని :
పి. సుశీల.

పేరైనా అడుగ లేదు
ఊరైనా అడుగ లేదు
మనసేమో అతని విడిచి
మరలి రాదాయె ... ॥పేరైనా॥

వెతలన్నీ అతనికే
వినిపించా నెందులకో
వెన్నుతట్టి మురిపించీ
వెళిపోయా డతడెవరో ... ॥పేరైనా॥

కలవరమో కల కలమో
కలిగిందీ నాలో ...
తగవో చిరునగవో అది
బెదరింపో లాలింపో
తెలియనీక నవ్వించీ
గిలిగింతల కవ్వించె ॥పేరైనా॥

కనులకైన కలనైనా
కనిపించే వని ఆశ !
ఇంతై మరి అంతై అది
నూరింతల వింతై
గుస గుసలేవో సలిపీ
కొసరి కొసరి వూరించె ॥పేరైనా॥

పాట : 2

రచన :
ఆరుద్ర.

గాయని :
పి. లీల.

సుడిగాలిలో చిరుదీపము
మనజాల లేదోయీ
నా ఆశ నీరాయే - అది
నట్టేటి పాలాయే
నాలోని ప్రేమ లోలోన రుమిలి
తానారి పోవునోయి. ॥ సుడిగాలిలో ॥

పాలించు వారేరీ - మొర
ఆలించు వారేరీ ?
నీ సేవకూడ నే నోచలేదా
ఈ జన్మ చాలు చాలు. ॥ సుడిగాలిలో ॥

పాట : 3

రచన :
ఆరుద్ర.

గాయకులు :
ఘంటసాల, సుశీల.

రఘు : ప్రేయసీ మనోహరీ
వరించి చేరవే
తీయనీ మనోరథం నా
ఫలింప జేయవే ॥ ప్రేయసీ ॥

శాంత : దరిజేరి పోవనేల
హృదయ వాంఛ తీరువేళ
తారకా సుధాకరా
తపించ సాగనే ...
హాయిగా మనోహరా
వరించి చేరుమా ...

మురిసింది కలువ కాంత
చెలుని చేయి సోకినంత
రాగమే సరాగమై
ప్రమోద మాయెనే
హాయిగా మనోహరా
వరించి చేరుమా
పెనవేసె మల్లెతీగ
మనసులోన మమతరేగ
ఊహాలూ వయ్యారమూ - నా
ఉయ్యాల లూగెనే

రఘు : ప్రేయసీ మనోహరీ
వరించి చేరవే

పాట : 4

రచన :
వార్ల చిరంజీవి.

గాయకులు :
ఘంటసాల, లీల.

రఘు : చిలిపి కృష్ణునితోటి చేసేవు పోటి
ఆ స్వామితో నీవు అన్నింట సాటి
జో జో ... ... జో జో ... ...
చెరసాలలో పుట్టి రేపల్లెలో వెలసి
గొల్లతల్లుల మనసు కొల్లగొని వాడు
ఏ తల్లి వొడిజారి ఏలాగు చేగావో
ఆపదలె కాపుదల లాయేనె నీకు.

తల్లి : జో అచ్యుతానంద జో జో ముకుందా
రార పరమానంద రామగోవిందా
జో జో ...
పలు వేసములు పూని పగవారు హింసింప
బల్ పోకడలు చూపె బాలగోపాలుడు.

గరఘు : ఈ యీడుకే ఎన్ని గండాలు గడిచాయొ
'ఎంత జాతకుడమ్మ' అనిపించినావు.

తల్లి : జో అచ్యుతానంద జో జో ముకుందా
రార పరమానంద రామగోవిందా
జో జో ... ...
కాళింది పొంగరణచి కంసుణ్ణి పరిమార్చి
కన్నవారికి చెరలు తొలగించినాడు.

గరఘు : వసుదేవ తనయునీ వారసత్వము నిలిపి
నీవారి వెతలెల్ల నీవె తీర్చేవు

ఇద్దరు : చిలిపి కృష్ణునితోటి చేసేవు పోటి
ఆ స్వామితో నీవు అన్నింటసాటి
జో జో ... ... జో జో ... ...

పాట : 5

రచన : ఆరుద్ర. సుశీల, జిక్కి

గాయని : సుశీల.

శాంత : ఇచటనే ఇచటనే విరిసె మొదటి ప్రేమ
ఇపుడె వేడి కంటినీరు విడిచె చందమామ ॥ ఇచ ॥

మనసులోని అనురాగము మనవి చేసుకొంటినీ
దోచుకొనిన అతని ప్రేమ నేను దాచుకొంటినీ ॥ ఇచ ॥

తాను నన్ను చేరగానె మోము వాల్చుకొంటినీ
తేనెలూరు కోరికలె మదిని నోచుకొంటినీ ॥ ఇచ ॥

వింతవింత ప్రణయకాంతి వెలుగుచున్న సీమలో
యింతలోనె పెనుచీకటి ఆవరించ సాగనే ॥ ఇచ ॥

ప్రేమనగరు పోవదలచి, పయనమైన దారిలో
మొదటి అడుగు వేయునపుడె నడక ఆగిపోయెనే ॥ ఇచ ॥

పాట : 6

రచన :
ఆరుద్ర.

గాయని :
రాణి.

నర్తకి : నీమీద మనసాయెరా
నా ముద్దు చెల్లించరా
నడిరేయి దాటింది
చలిగాలి వీచింది
రావేల రావేల రావేలరా ॥ నీమీద ॥

చిరునవ్వు నవ్వి
కులికింది భామ
ఒలికింది ఒయ్యారమే ! హాయ్॥
ఈ రేయి రాకున్న
నే తాళ జాల
కవ్వించి కవ్వించి నవ్వించరా ! ఆహా ! ॥ నీమీద ॥
కవటాకు చీరి
చిలకల్లు చుట్టి
తాంబూల మిచ్చేనురా ! హాయ్ !
నీ నోరు నా ప్రేమ
పండాలి రాజా !
నా నీటు నా గోటు నీ సొమ్మురా ! అహ్హా ! ॥ నీమీద ॥

పాట : 7

రచన :
శార్ల చిరంజీవి.

గాయకులు :
ఘంటసాల, సుశీల.

శాంత :- మనగుట్టె నిలుపుకోవాలీ
నీ మారాము గుణమే మానాలీ
జాలిపడి నిన్నుకొని తెచ్చినాను
నీకు మేలెంచి చోటిచ్చినాను

నీవు నా పరువు నిలబెట్టవోయి
ఇంక నీ బరువు నామీద ఉందోయి ॥ మన ॥

రఘు : ఎవరేమన్నా దిగులెంతున్నా
అన్నీ మరిపించేవు, బోసి
నవ్వుల మురిపించేవు,
నవ్వుతు కేరుతు ఆడీపాడి
నన్నలరించిన బాబూ
ఏమైనావో ఎందున్నావో
ఏ ఇడుములబడి నలిగేవో !

సీత : నవమాసాలు నిను మోసింది
కన్నీరిడుట కేనా ?
కన్నమ్మను నేకానా ?
జాడలు తెలిసీ రాలేనైతీ
క్షణమే యుగమై పోయె
ఇంకెన్నాళ్ళకు బంగరు తండ్రీ
నా కనులకు కనిపించేవో ?

శాంత : చిన్నదొరగారు నిదురిస్తే మేలు
ఉత్త దోబూచులాటలు చాలు
నిద్ర కన్నెలే దీవింతురోయి
ఒక్క తియ్యని ముద్దీయవోయి ॥ మన

సాంకేతిక నిపుణులు.

కథ, మాటలు : బరంపురం కొల్లాడి
పాటలు : ఆరుద్ర, నార్ల చిరంజీవి
సంగీతం : ఘంటసాల
ఛాయ : ఎన్. ఎస్. వర్మ
శబ్దం : రంగస్వామి (మెజస్టిక్)
కూర్పు : మార్తాండ్
కళ : అమ్మయ్యప్పన్
మేకప్ : హరిబాబు, భద్రయ్య; నాగేశ్వరరావు, వీర్రాజు, సత్యం, చిరంజీవి.
నృత్యం : పసుమర్తి, చోప్రా.
ప్రాసెసింగ్ : విజయ లేబరేటరీ.

సహాయకులు

కెమెరా : వై. యజ్ఞనారాయణ
ఎడిటింగ్ : వి. జగదీశ్. ఆత్మచరణ్
మేకప్ : పి. వి. కృష్ణారావు
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : జి. వి. రామకృష్ణారావు
సహాయ దర్శకత్వం : ఎం. ఎల్. అప్పారావు,
పి. వి. రవికృష్ణ, ఎం. గోపాలకృష్ణ.

దర్శకత్వం :- చాణక్య. నిర్మాతలు :- ఎం. రంగా & శాస్త్రి

స్టూడియో

న్యూటోన్ - మెజస్టిక్ - వీనస్ - ఫిలిం సెంటర్


త్వరలో వస్తూంది!
జి.ఏ.టి. వారి
ప్రేమించి పెళ్ళిచేసుకో
N.T.రామారావు .... కృష్ణకుమారి
దర్శకత్వం: B.S.నారాయణ, ప్రొడ్యూసర్: దోనేపూడి కృష్ణమూర్తి